# నన్ను క్షమించరూ!

## రాత్రి పది దాటిపోయింది.

## ఇంకా భర్త ఇంటికి చేరలేదు. అరగంటనుంచి అతనికోసం ఎదురు చూస్తున్న కమలకు విసుగ్గా వుంది.

వారం పదిరోజుల నుంచి వరుసగా ఆలస్యంగా వస్తున్నారు.

ఏమిటని అడిగితే ఆఫీసులో పని వత్తిడిగా వుందంటున్నారు.

ఎంత వత్తిడిగా వున్నా ఇది వరకు ఎనిమిదికల్లా ఇంటికి చేరుకొనేవారు. ఇప్పుడే మరీ లేటై పోతోంది.

పోనీ పై సంపాదన వుందనటానికి పైసా లేదు. సంపాదన లేని చాకిరియే.

ఆఫీసుల్లో గుమస్తాగిరి చేసే వాళ్ళందరికీ ఈ పాట్లు తప్పవేమో!

వాళ్ళని కట్టుకొన్న పుణ్యానికి ఇలా గంటలు తరబడీ వాళ్ళకోసం ఎదురుచూస్తూ తాముకూడ ఆ పాట్లలో భాగం పంచుకోవాల్సిందే మరి.

భారంగా నిట్టూర్చింది కమల.

అంతలోనే గుమ్మం దగ్గర అలికిడి వినిపిస్తే అటువైపుకి చూసింది.

భర్తకాదు. గుమ్మం బయట పక్కపోర్షన్ రవి కిరణ్ నిలబడి వున్నాడు.

"పద్మకీస్ ఇచ్చిందండీ?" వినమ్రతగా అడిగాడు.

అప్పుడే బయటనుంచి వచ్చినట్టున్నాడు. అయితేనేం పొద్దుట వెళ్ళేటప్పుడు ఎలా వున్నాడో ఇప్పుడూ మొహంలోనూ, బాడీలోనూ అదే ఫ్రెష్ నెస్. ఎప్పుడూ అతని మొహంలో చిరునవ్వు తప్ప చిరాకు చూడలేదు. అందుకే అతనంటే మనసులో ఏదో మూల అదోరకమైన ఇష్టం ఏర్పడింది. ఈ మధ్యనే వద్దనుకొన్నా అప్పుడప్పుడూ తన ఆలోచనల్లోకి జొరబడిపోతుంటాడు.

మళ్ళీ అడిగాడు రవికిరణ్ "పద్మ కీస్ ఇచ్చిందండీ?"

కమల లేచి వెళ్ళి కీస్ అందించింది.

"థాంక్సండీ" అందుకొంటూ అన్నాడు.

ఫర్వాలేదనట్టుగా చిన్నగా నవ్వి వూరుకొంది కమల.

పద్మ అతని భార్య పదేళ్ళ కొడుకుని తీసుకొని సాయంత్రం ఊళ్ళోవున్న అన్నగారింటికెళ్తూ ఇంటి తాళం చెవి తన చేతికిచ్చి వెళ్ళింది. నాలుగు రోజులవరకూ తిరిగి రాదట. ఈ విషయం పొద్దుటే భర్తతో చెప్పినట్లుంది.

బింగోలింబాబు

అడుగుల చప్పుడికి తలతిప్పింది కమల.

"ఏమిటే, పిల్లలిద్దరూ నిద్రపోయారా?" గుమ్మం బయట చెప్పులు విడుస్తూ కనిపించాడు భర్త. అది చూసి మంచంమీదనుంచి లేచింది కమల.

"ఆ ఇప్పుడే పడుకొన్నారు. పప్పీ అయితే మీ కోసం నాలుగుసార్లు గేటు వరకూ వెళ్ళి చూసొచ్చి ఇప్పుడే పడుకొంది. ఇలా రోజూ లేటుగా వస్తున్నందుకు మీమీద దానికి కోపంగా కూడ వుంది".

"ఆఫీసులో ఇంకా కొన్నాళ్ళు లేటవుతుందేమో. నాకోసం చూడకుండా చదుకోగానే పడుకోమని చెప్పు" షర్ట్ హేంగర్ కి తగిలిస్తూ అన్నాడు రాఘవ.

"కొన్నాళ్ళంటే ఇంకా ఎన్ని రోజులండీ బాబు! ఇప్పటికే లేటుగా రావటం మొదలెట్టి పదిరోజులు దాటిపోయింది".

"ఏం చెప్పగలం? మనమేమీ ఆఫీసర్లం కాదు కదా! కేవలం గుమ్మస్తాగాళ్ళం."

"భర్త కంఠంలో ధ్వనించిన 'వ్యధ'కి ఓసారి భర్తకేసి తేరిపార చూసింది కమల.

ఈ మధ్య ఎందుకనో చాలా చిక్కినట్టు కన్పిస్తున్నారు. నలభై ఏళ్ళు రాకుండానే యాభై ఏళ్ళు పైబడ్డవాడిలా కన్పిస్తున్నారు. బలంగా నిటారుగా వుండే మనిషి కొంచం వంగినట్టుగా కూడ కన్పిస్తున్నారు. ఆ శరీరపటుత్వమంతా ఏమైపోయిందో ఏమో!

"బాత్ రూములో నీళ్ళున్నాయా?"

భర్త ప్రశ్నించేవరకూ కమల ఆపంగతే మ పోయింది. నిజంగానే నీళ్ళులేవు.

వెంటనే బక్కెట్ తో నీళ్ళు పెట్టడానికి క వెళ్ళింది.

నిద్రపోతున్న పదేళ్ళకూతురు, ఏడేళ్ళకొడు కేసి చూసాడు రాఘవ.

ఫాన్ గాలికి వాళ్ళ మొహాల మీద పడుతు జుట్టును ఓసారి ప్రేమగా వెనక్కి సవరించాడ

పిల్లలిద్దరికీ తల్లిదగ్గరకంటే తన దగ్గరే చ చెక్కువ.

అలాంటిది సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చా నీళ్ళతో హాయిగా ఓ గంట గడపడం కూడ ఇ ముందు తనకు గగన కుసుమమై పోయేటట్టుంది

భర్త మొహం కడుక్కొని వచ్చే లోపల భోజనా కి టేబుల్ మీద అన్నీ సిద్ధం చేసింది కమల.

చాలా లేటైపోవటంవల్ల అప్పటికే తను తి య్యటం జరిగింది. లేకపోతే ఇద్దరూ కలిసే తి వాళ్ళు.

పాలవాడికి పక్క వాళ్ళదీ తమదీ ఇద్దరిదీ ఒక దగ్గరే కావడంతో పద్మ పాలగిన్నె తనకిచ్చి వెళ్ళింది.

పాలు పోయించుకోవటం వాటిని పెట్ట వేయడం కూడ జరిగిపోయింది.

ఇంకా గిన్నె తీసికెళ్ళి వాళ్ళాయనకు ఇవ్వటమే మిగిలి ఉంది.

భర్త భోజనం ముందు కూర్చోగానే ఈలోపల ఇచ్చి రావటానికని పాలగిన్నె పట్టుకెళ్ళింది కమల.

తలుపు దగ్గరగా వేసి వుంది.

లోపలికి అడుగుపెట్టడానికి ఓక్షణం తటపటా యించింది.

మెల్లిగా తలుపు తీసుకొని లోపలికి అడుగు పెట్టింది.

అప్పుడే భోజనం పూర్తి చేసినట్టున్నాడు. ట

ల్ తో చేతులు తుడుచుకొంటూ కన్పించాడు రవి కిరణ్ .

పట్టె లుంగీ మీద వున్నాడు.

తనను చూడంగానే "అరె! మీరొచ్చారా? నే నొచ్చేవాడ్ని కదండీ" నొచ్చుకొంటూ అన్నాడు.

"ఫర్వాలేదు. పక్కనే గదా!" పాలగిన్నె టేబుల్ మీద పెడ్తూ అంది కమల.

కమల అచ్ఛాదనం లేని అతని గుండెలకేసి చూడటం జరిగింది.

ఎందుకో గుండె ఝల్లుమంది.

గుబురైన వెంట్రుకలతో ఎత్తుగా విశాలంగా వుందని ఛాతి. బుజాలు గుండ్రంగా బలంగా ఉబికి వున్నాయి. చిన్నప్పటి నుంచి కసరత్తు చేసిన, ఇంకా చేస్తున్న శరీరంలా వుంది. ఎందుకంటే ఆ ఏజ్ కి పొట్ట వచ్చేయ్యాలి. అలాంటిది అతని ఛాతి ఎంత ఎత్తుగా వుందో నడుం అంత సన్నగా వుంది. బాడీ మంచి షేపుతో మగసిరి వుట్టిపడుతూ కన్పించాడు

ఎంతైనా పద్మ అదృష్టవంతురాలు అనుకొంది కమల.

కమల మొహంలోని మార్పుని గమనించిన రవి కిరణ్ టవల్ ని తీసి భుజం మీద సర్దుకొంటూ అన్నాడు.

"రాఘవగారు కూడ ఇప్పుడే వచ్చినట్లున్నారు?"

అలాగే నిలబడిపోయిన కమల ఉలిక్కిపడింది. సిగ్గుపడింది కూడ. తన చూపులు అతను పసిగట్టాడన్న ఊహ ఆమెను తత్తరపర్చింది.

"అవునండీ" అంటూ అక్కడినించి ఇంకా మాట్లాడానికి అవకాశం లేకుండా వడివడిగా కదిలి వచ్చేసింది.

ఆ రాత్రి భర్త పక్కన కమల పడుకొందే కాని ఓ పట్టాన నిద్రపట్టడం లేదు.

ఇంత క్రితం చూసిన రవికిరణ్ రూపమే పదే పదే గుర్తుకు రాసాగింది.

ఎంత కసరత్తుల చేస్తున్న శరీరమైన నలభై ఏళ్ళకి దగ్గర పడుతున్నా ఆ శరీరదారుఢ్యాన్ని అలా కాపాడు కోగలగడం ఆశ్చర్యమేమరి.

ఏదో ప్రయివేటు కంపెనీలో ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నాడు.



తన భర్తలాగానే పొద్దుట వెళ్ళి రాత్రికొస్తాడు. అయితేనేం ఆయనలాగా మనిషిలో కోపం, చిరాకు కన్పించవు. ఎప్పుడూ వళ్ళంతా ఉత్సాహంతో, కళ్ళల్లో ఏదో సాధించాలన్న తపనతో కన్పిస్తుంటాడు.

మరి అతని వళ్ళంతా తడిమి చూడటానికి, గుండెలపై గుబురుగా పెరిగిన వెంట్రుకలను, కసిగా పట్టి పీకటానికి పద్మ చేతివేళ్ళు ఎంత పుణ్యం చేసుకొన్నాయో!

అలాగే మంచి కనుముక్కు తీరుతో రఫ్‌గా వుండే అతని మొహం ఆమె గుండెలపై కదలటానికి ఆమె వక్షద్వయం ఎంత పెట్టి పుట్టాయో!

ఉఛ్వాస నిశ్వాసాలతో కమల గుండెలు బరువెక్కాయి. అప్రయత్నంగా చేతులు రెండూ గుండెల మీదకు చేరాయి.

ఇలాంటి మగ సిరిగల భర్తతో అనుభవమంటే పెట్టి పుట్టాల్సిందే!

ఆ అనుభవం ఎప్పుడు కావాలంటే అప్పుడు అతనితో పొందటానికి లైసెన్సు సంపాదించుకొన్న పద్మ నిజంగానే అదృష్టవంతురాలు!

ఒక్కసారంటే ఒక్కసారి ఆ అనుభవం తనకు దొరికితే ఎంత బాగుణ్ణు!

ఉలిక్కిపడింది కమల. భయంగా మంచంమీద అటునుంచి ఇటు వైపుకి కదిలింది.

ఈరోజు ఏమిటిలా విపరీతంగా ఆలోచిస్తోంది.

పక్కనే పడుకొన్న భర్త మొహంకేసి చూసింది.

అప్పటికే అతను నిద్రలోకి జారుకొన్నాడు. పడుకొన్నా కూడ మొహంలో ఇంకా అలసట ప్రస్ఫుటంగా కన్పిస్తోంది.

''ఏం ఆఫీసు పాడో! ఈ మధ్యనే పనెక్కువై అలసటతో త్వరగా నిద్రపోతున్నారు.

నిన్నమొన్నటి వరకూ రాత్రి పన్నెండయినా నిద్రపోకుండా ఎన్ని కబుర్లు చెప్పుకొనేవాళ్ళు.

తను నిద్రొస్తుందన్నా పడుకోనిచ్చేవారు కారు.

ఒక్కసారిగా కమలకు భర్తమీద ప్రేమముంచుకొచ్చి అతని జుట్టులోకి చేతివేళ్ళు పోనిచ్చింది. అలాగే అతని జుట్టులో సవరించసాగింది.

మరుసటిరోజు ఉదయం రవికిరణ్ ఎదురైనప్పుడు చిన్నగా నవ్వాడు.

ఆ నవ్వులో నిన్నటి వరకూ పలకరింపు మాత్రమే వుండేది.

ఇప్పుడు పలకరింపుతోపాటు తననుంచి ఇంకేదో కావాలన్నట్టుగా వుందన్పించింది కమలకు.

స్వతహాగా అతను మంచి మనిషే. రాత్రి తన చూపులే అతనికా అవకాశాన్నిచ్చాయి. తను వంకర ఆలోచనలు చేస్తుంటే అతను మాత్రం ఏం చెయ్యగలడు.

ఆ రాత్రి కూడ మామూలుగానే పాలగిన్నె పట్టుకెళ్ళింది కమల.

అప్పటికింకా భర్త ఇంటికి రాలేదు.

''ఇంకో రెండురోజులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టక తప్పటం లేదు'' పాలగిన్నె అందుకొంటూ అన్నాడు రవికిరణ్.

''ఇందులో పెద్ద ఇబ్బందేం వుందండీ?''

''పాలు తీసుకోవటం వాటిని వెచ్చచేయటం ఇలా తీసుకురావటం ఈవన్నీ ఇబ్బందికాక మరేమిటి? హోటల్లో తింటానంటే వినకుండా మా పద్మ చేసింది ఇదంతా'' భార్యమీద కోపం తెచ్చు కొంటూ అన్నాడు రవికిరణ్.

''ఇంట్లో అన్నీ వున్నాయి కాబట్టి ఎవరైనా వంట చేసుకోమనే చెప్తారు'' అతని కోపాన్ని తగ్గించే ప్రయత్నంలో అంది కమల.

''నిజమేలెండి. ఈ విషయంలో మీ ఆడవాళ్ళంతా ఒకటే కదా!'' నవ్వేస్తూ అన్నాడు.

మళ్ళీ తనే ''రాఘవగారింకా వచ్చినట్లు లేరు!'' అన్నాడు.

''అవునండీ! వచ్చేసరికి రోజూ బాగా లేటయిపోతోంది'' అతను తనకేసి పరీక్షగా చూడటం గమనించి పైట సర్దుకొంటూ అంది కమల.

అది అతను గమనించనట్టుగా ''మీవారు వచ్చే వరకూ కాసేపు కూర్చొని వెళ్ళండీ'' అంటూ కుర్చీ జరిపాడు.

''అబ్బే వెళ్తానండీ'' అంటూనే పైట తీసి విండా కప్పుకొంటూ కుర్చీలో కూర్చొంది కమల.

నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ కమలే కుతూహలంకొద్దీ కన్పర్చుతూ అంది ''వంటేం చేసుకున్నారు?''

''అరె! నాకు తోచనే లేదు. నేనే కూర తీసుకు రావల్సింది'' నొచ్చుకొంటూ అంది.

''ఫర్వాలేదు. మా పద్మేలాగూ ఇంకో రెండు రోజుల వరకూ రాదు. మీ వంట రుచి రేపు చూపిద్దురుగాని'' చనువుగా అన్నాడు.

అబ్బ! ఇదే చనువు అతన్నుంచి తను కోరుకొంటోంది.

''మరి మీకే కూర ఇష్టమో చెప్పండి. రేపదే చేస్తాను'' ఉత్సాహంగా అడిగింది.

రవికిరణ్ కమలవైపు ఆశ్చర్యంగా చూసాడు. తమిద్దరి మధ్య పలకరింపు మాట తప్పించి చనువు లేదు. అయినా ఏమిటో ఈ రోజు చాలా చనువుగా మాట్లాడేస్తోంది.

''భలేవారే! నేనేదో సరదాకి అంటే! ఈ రెండు రోజులు హోటల్లో తినేయ్యాలనుకొంటున్నాను'' అన్నాడు.

కమల కంగారు పడింది. ఈపాల వంకతో అతన్నిలా కలుస్తోంది. హోటల్లో తింటే ఇంకా ఈ పాలతో అతనికి పనిలేదు.

''అదేం కుదరదు. కావలిస్తే రేప్పగలు హోటల్లో తినండి. రేపు రాత్రికి మీరు మీ ఇంట్లో నా కూరతో తినాల్సిందే'' అతనిమీద తనకేదో అధికారం వున్నట్టుగా అంది కమల.

''నన్ను ఇబ్బంది పెట్టేస్తున్నారు''


''అయినా తప్పదు''

''ఓకే! ఒప్పుకొంటున్నాను. అలాగే నా కోరిక కూడ ఒకటి మీరు తీర్చాలి'' బెట్టుగా అన్నాడు.

''మీ కోరిక ఏమిటండీ బాబు!'' ఆశ్చర్యంగా కళ్ళు చిట్లిస్తూ అడిగింది కమల.

''రోజూ ఆఫీసునుంచి రాంగానే ఇంట్లో ఒక్కడినే చాలాలోన్లీ ఫీలవుతున్నాను. మీవారెలాగూ లేటుగా వస్తున్నారు. కాబట్టి రేపు రెండు రాత్రులు కాసేపు కూర్చొని కబుర్లు చెప్పి వెళ్ళాలి''.

అమ్మో! ఏమో అనుకొంది. గడుసువాడే! దార్లోకే వస్తున్నాడు.



ఉత్సాహంగా తనింటివైపుకి అడుగులు వేసింది కమల.

ఆ మరుసటి రోజంతా కమల అన్యమనస్కంగానే వుంది.

దేనిమీద మనసు పెట్టి పని చెయ్యలేకపోయింది. ఎంతో బాగా చెయ్యగలననుకొన్న కూరకూడ సరిగ్గా చెయ్యలేకపోయింది.

పొద్దు గడచినకొద్దీ ఏదోభయం, కంగారు, ఉద్వేగం.

అయినా మరోపక్క మనసులో ఏదో కొత్తదనాన్ని చవిచూడాలన్న బలమైన కోరిక.

ఏదో విధంగా ఈ రాత్రికి తను రవికిరణ్ దగ్గర బయటపడిపోవల్సిందే!

ఆ తర్వాత అతనిష్టం.

తన మొహం! ఇందులో మగవాళ్ళకు అయిష్టం కూడ వుంటుందా.

రవికిరణ్ కూడ ఓ ప్రత్యేకమైన మనిషి కాడని అతను కూడ అందరిలాంటి మగవాడేనని తేలిపోయింది.

ఇంకా సందేహమెందుకు?

అదేదో తనే ఆలోచించుకోవాలి.

ఇందులో ఆలోచించుకోడానికేముంది?

ఎంతమంది ఆడవాళ్ళకి చాటుమాటు భాగోతాలు లేవు.

ఎవరిష్టం వాళ్ళది.

అయితే మాత్రం నీతి నియమాలు ఉండఖ్ఖర్లేదా!

ఉండాల్సిందే! మరి తన మనసు కోతిదైనప్పుడు తను మాత్రం ఏం చెయ్యగలదు.

ఆడవాళ్ళకిముప్పై అయిదేళ్ళు వచ్చేసరికి కొత్త కోరికలు పుట్టుకొస్తాయని, ఇంకా అవి బలాన్ని పుంజుకొంటాయని అంటారు.

నిజమేనేమో!

మరి మగవాళ్ళలో ఆ పెరగటాలు, పుంజుకోటాలు వుండవా?

ఉంటే, తన భర్తెందుకు సెక్సు విషయంలో అంత ఉత్సాహాన్ని చూపించలేకపోతున్నాడు.

ఈ మధ్య ఆఫీసులో పనివత్తిడి ఎక్కువైంది. అలిసిపోవటంవల్ల త్వరగా నిద్రపోతున్నారు.


నిజమే!

అయితే మాత్రం తన ఉత్సాహాన్ని చంపుకోవాలా?

ప్రతీ మనిషికీ తన మనసుకి నచ్చే విధంగా బతికే హక్కుంది.

చివరికి కమల భర్తవచ్చేలోపల రాత్రికి రవికిరణ్ దగ్గరికి వెళ్ళటానికే నిర్ణయించుకొంది.

తీరా భర్త ఆ సాయంత్రం ఆరింటికల్లా ఇంటికొచ్చేశాడు.




భర్త అలా రావటంతో కమల తీవ్రమైన ఆశాభంగం చెందింది.

త్వరగా వచ్చినందుకు భర్తమీద కోపం కూడ వచ్చింది. అంటవట్టే వూరుకొంది.

పిల్లలకైతే త్వరగా వచ్చిన తండ్రిని చూసి వాళ్ళ సంతోషానికి పగ్గాలు లేవు.

సంబరంతో తండ్రిని చుట్టేశారు. పప్పీ అయితే ఏకంగా తండ్రి వళ్ళోనే కూర్చుంది. పదేళ్ళు వచ్చినా ఇంకా అది తండ్రి దగ్గర చిన్నపిల్లనే అనుకొంటుంది.

ఆ రాత్రి పడుకొనేవరకూ భర్తతో ముభావంగానే వుంది. పిల్లలు పడుకొన్నాక పక్కన పడుకొన్న భర్త "ఏమిటి కమలా! సాయంత్రం నుండీ అదో మాదిరిగా వున్నావు! వంట్లో బాగోలేదా?" భుజం మీద చెయ్యివేస్తూ అన్నాడు.

"అదేం లేదు. బాగానే వున్నాను" పక్కకి జరుగుతూ అంది కమల.

"సరే! ఈ మధ్య నేను రోజూ ఆఫీసు నుంచి లేటుగా వస్తున్నాను, ఎందుకో తెలుసా?"

"మీరే చెప్పారుగా. ఆఫీసులో పని వత్తిడిగా వుందని" ముక్తసరిగా అంది కమల.

"కారణం అది కాదు" తలకింద చేతులు పెట్టుకొని వెల్లకిలా పడుకొంటూ అన్నాడు రాఘవ.

కారణం ఏదైతే తనకెందుకు? లేటుగా రావటమే తనకు కావాలి.

"ఇకముందు పిల్లలు, నీవు కూడ నేను లేటుగా రావటానికి అలవాటు పడిపోవాలి కమలా! నేను పార్ట్ టైం జాబ్‌లో జాయిన్ అయ్యాను"

ఉలిక్కిపడింది కమల. ఇదేదో తను ఊహించని కొత్త విషయం. సూచాయగా కూడ తనకు తెలియదు.

"అదేమిటండీ! నిజమా!" భర్తవైపుకి తిరుగుతూ అవాక్కుగా అంది.

"నిజం కమలా! తలనొప్పిగా వుందని ఈ రోజు త్వరగా వచ్చేశాను. ఓ లారీ ట్రాన్సుపోర్ట్ ఆఫీసులో ఎకౌంట్స్ రాస్తున్నాను. నెలకు నాలుగు వందలిస్తానన్నారు."

కమల చలించి[illegible] భర్త చే[illegible] పట్టుకొంది. లోపల నుంచి ఏదో బాధ తన్నుకొచ్చి ఆమెకు నోట మాట రావటం లేదు.

"పిల్లలు పెద్దవాళ్ళు అవుతున్నారు. వాళ్ళ అవసరాలు తీర్చడానికి వాళ్ళకి మంచి చదువులు చెప్పించడానికి రేపు పప్పీ పెళ్లి చెయ్యటానికీ ఇవన్నీ నా ఒక్కడి జీతం వల్ల అయ్యే పనేనా?" భార్య తల నిమురుతూ అన్నాడు.

కమలకు ఎందుకో దుఃఖం ముంచుకొచ్చింది.

"కమలా! ఎప్పుడూ నీవు, అంటుంటావు, నేను రిటైరయ్యే లోపల మనం ఇల్లు ఏర్పరచుకోకపోతే ఎలాగని? ఈ రోజుకీ కనీసం స్థలం కూడ కొనుక్కోలేకపోయాము. మరి ఇలాంటివి కూడ సమకూర్చుకోవాలంటే ఏదో ఒకటి చెయ్యక తప్పదు."

కమల ఎంత ఆపుకొందామని ప్రయత్నించినా ఆగని దుఃఖం వెక్కిళ్ళ రూపంలో బయటపడింది.

ఇన్ని బరువు బాధ్యతల మధ్య శృంగార భావాలు ఎప్పుడూ ఒకేలా వుండేలా చూసుకోవటం మధ్యతరగతి మగవాడికి సాధ్యమయ్యే పనేనా! అందులోనూ తన భర్త నాలా త్వరగా చలించే సున్నిత మనస్కుడు.

"ఏమిటి కమలా! పడుకోకుండా ఇంకా ఏడుస్తున్నావా?"

కమల మాట్లాడలేదు.

"ఛీ ఛీ! ఏమిటంత బేలగా మారిపోయావు. కొన్నాళ్ళు కష్టపడదాం. తప్పేముంది" భార్యను అక్కున చేర్చుకొంటూ అన్నాడు రాఘవ.

భర్త చేతుల్లో ఒదిగిపోతూ అస్పష్టంగా "నన్ను క్షమించరూ" అని మాత్రం అనగల్గింది కమల. ◆